పాలకుర్తి: ఘాట్ రోడ్డులోని క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

పాలకుర్తి సోమేశ్వరాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పూజలు

పాలకుర్తి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

బచ్చన్నపేట : సిద్ధేశ్వరుడి ఆలయంలో బారులుతీరిన భక్తులు

# ఓం.. శివోహం..

- శివ నామస్మరణతో మార్మోగిన క్షీరగిరి క్షేత్రం
- పాలకుర్తి సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- చీటకోడూరు రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా

పాలకుర్తి, మార్చి 8 : 'ఓం.. శివోహం.. హరహర మహాదేవ.. శంభోశంకరా..' అంటూ భక్తజనం మహేశ్వరుడిని పూజించింది. మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి క్షీరగిరి క్షేత్రం శుక్రవారం వేలాది భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి బారులుతీరారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి తరలివచ్చారు. శివలింగానికి పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బోలాశంకరుడికి ఇష్టమైన పర్వదినం మహాశివరాత్రి కావడంతో ఇలవేల్పుల దర్శనం కోసం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు, తలనీలాలు సమర్పించారు. కొండ శిఖరంపైన గండ దీపాన్ని వెలిగించి మొక్కులు చెల్లించారు. సంతానం లేని వారు చెట్టుకు తొట్టెలు కట్టారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్నకుమారి ఏర్పాట్లు చేశారు

జనగామ రూరల్ : చీటకోడూరు ఆలయంలో ఎమ్మెల్యే పల్లా పూజలు

పాలకుర్తిలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సిద్ధులగుట్టలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పూజలు

సోమేశ్వరస్వామిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వారికి దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు అధికారులు స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందించారు. వారి వెంట ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్‌స్వామిగౌడ్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు. మరోవైపు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

### స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.

### భక్తులకు తప్పని ఇక్కట్లు

స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తు లు కొంత ఇబ్బందులు పడ్డారు. చంటి పిల్లలతో గంటల కొద్దీ క్యూలైన్‌లో వేచి ఉన్నా రు. ఆలయంలో కనీసం శివుడి విభూది పెట్టకుండా అర్చకులు నిర్లక్ష్యం చేశారని పలువురు ఆరోపించారు. పలుకుబడి ఉన్న వారి వాహనాలను మాత్రమే ఘాట్ రోడ్డు వరకు పంపించారని, మిగిలిన వారిని దూరంలోనే ఆపారని విమర్శించారు.

### భక్తజనంతో కిటకిటలాడిన 'సిద్ధులగుట్ట'..

బచ్చన్నపేట : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కొడవటూరు సిద్ధులగుట్ట భక్తజనంతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ చైర్మన్ గాలి కృష్ణ, డైరెక్టర్లు, ఈవో చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4-30 గంటలకు మహాన్యాస రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకాలు, దిష్టికుంభం నిర్వహించారు. ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ, అగ్నిగుండ ప్రజ్వలన నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు జాగరణ చేశారు. స్వామివారిని జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి, లింగాలఘనపురం తహసీల్దార్ వినయలత, దేవాదాయశాఖ హైదరాబాద్ సూపరింటెండెంట్ భాస్కర్ దర్శించుకున్నారు.

### కన్నుల పండువగా శివకల్యాణం

కొడవటూరు సిద్ధులగుట్టలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మేళతాళాల మధ్య ఆలయ పూజారి ఇంటి నుంచి కల్యాణ మండపం వరకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు. అనంతరం శివ పార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాలి కృష్ణ, కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ లక్ష్మారెడ్డి, ఈవో చిందం వంశీ, ఎంపీటీసీ సభ్యురాలు నీల శైలజ, డైరెక్టర్లు జంగిటి కల్యాణి, వల్లాల సత్యనారాయణ, ఆరేళ్ల భాస్కర్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, సానిక రాజు, గుంటిపల్లి హరినాథ్, ఈర్ల బుచ్చిరాములు, నీల మధు, ఆలేటి సిద్ధిరాములు, నూకల భూపాల్‌రెడ్డి, భైరగోని కనకయ్య గౌడ్, శ్రీనుతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు నూకల బాల్‌రెడ్డి, శివరాజ్, మహిపాల్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, క్రాంతి, రమేశ్, గంగం సతీశ్‌రెడ్డి, నీల శ్రీనివాస్, కరికె కరుణాకర్, సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భాను ప్రకాశ్‌రెడ్డి, ఎస్సై సతీశ్ పాల్గొన్నారు.

### రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్ల రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాజేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రాల లలితానర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ కలీల్‌బేగం, బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, ఆజాం తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : సీతారాంపురంలో ఎంపీపీ సావిత్రి పూజలు

### దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంతోపాటు పెదమడూరు, కోలుకొండ, నీర్మాల, చినమడూరు, సింగరాజుపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు జరిగాయి. సీతారాంపురంలోని ఆలయంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం పూజలు చేశారు. రాత్రి లింగోద్భవ కాలంలో భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలను తిలకించారు. దేవరుప్పులలో అర్చకులు వేంకటేశ్వరశర్మ, పెదమడూరులో మూటకోడూరు శ్రీనివాసశర్మ, సీతారాంపురంలో పానుగంటి రామలింగశర్మ నేతృత్వంలో అభిషేకాలు చేశారు.

### నర్మెటలో..

నర్మెట : మండల వ్యాప్తంగా శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. శివుడికి ప్రీతిపాత్రమైన పూలు, పండ్లు సమర్పించారు. నర్మెట, మచ్చుపహాడ్, వెల్దండ శివాలయాలను భక్తులు దర్శించుకుని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

### జనగామలో..

జనగామ చౌరస్తా : జనగామ పట్టణంలోని శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయ నుంచి పూజారులు పరమ శివుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహేశ్వరుడి దర్శనం కోసం పుర ప్రముఖులతోపాటు భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఉపవాస దీక్షలతో భక్తులు జాగరణ చేపట్టి శివనామ స్మరణ చేశారు.

### చీటకోడూరు ఆలయంలో ఎమ్మెల్యే పల్లా పూజలు

జనగామ రూరల్ : మండలంలోని చీటకోడూరు పంచకోసు రామలింగేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఉత్సవ సమితి సభ్యులు పూర్ణకుంభంతో పల్లాకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల కోసం ఆలయం వరకు సీసీ రోడ్డు వేయించి తాగునీటి సౌకర్యం కల్పిస్తానన్నారు. మరోవైపు పెంబర్తిలోని శ్రీఛండికాసోమేశ్వర ఆలయంలో, సిద్దెంకి గుట్టపై వెలిసిన శివలింగాన్ని ప్రజలు దర్శించుకున్నారు. గానుగుపహాడ్‌లోని శ్రీరాజరాజేశ్వర ఆలయం, ఓబుల్ కేశ్వాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలను ప్రజలు దర్శించుకున్నారు. వడ్లకొండలో జరిగిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు జనగాం వీరేందర్‌రెడ్డి, ఇర్రి రమణారెడ్డి, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, ఉత్సవ సమితి చైర్మన్ ఎలబోయిన కొమురయ్యయాదవ్, సొసైటీ డైరెక్టర్ ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త కరుణాకర్‌రెడ్డి, బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ఉల్లెంగుల సందీప్, నాగరాజు, నర్సింహులు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోని మహాదేవుని ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం అర్చకులు శివకల్యాణం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా నర్సింగాపురంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు నిర్వహించారు.

### తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని శివాలయంలో అర్చకులు బృంగి శివాజీ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు మహేశ్వరుడిని దర్శించుకుని అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అర్జున మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, చెన్నూరి సంజీవ, దామెర ప్రభుదాస్, అంకం రాజారాం, భూస యాదయ్య, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నగోని కిష్టయ్యగౌడ్, మాల్యాల సుధీర్ పాల్గొన్నారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని మర్రిచెట్టు స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. మహేశ్వరుడికి పూజలు నిర్వహించి అభిషేకాలు కొనసాగించారు. మరోవైపు పాంనూర్‌లోని వివేకానందుడి ఆశ్రమంలో నిర్వాహకులు యంజాల ప్రభాకర్, సుధాకర్‌తోపాటు తొమ్మిది మంది జంటలతో యజ్ఞాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

జనగామలోని శివాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు

దేవరుప్పులలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కొడకండ్లలో శివ కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

నర్మెట : శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

జనగామ రూరల్ : చీటకోడూరు ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు

జనగామ పట్టణంలోని ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు

బచ్చన్నపేట : ఏసీపీని సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ

నర్మెట : మచ్చుపహాడ్‌లో పూజలు చేస్తున్న భక్తులు

## సమానత్వం కోసం మహిళలు ఉద్యమించాలి

బచ్చన్నపేట, మార్చి 8 : స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి చుంచు విజేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు కామిడి చంద్రకళ, పర్వతం నర్సింహులు, శోభ, లక్ష్మి, మమత, పుష్ప, ఎల్లయ్య, రత్నమ్మ, బుచ్చమ్మ, సిద్ధమ్మ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

రఘునాథపల్లి, మార్చి 8: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జనగామలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అన్నదానం చేశారు. రఘునాథపల్లి మండల ఇన్‌చార్జి అధ్యక్షుడు మర్కాల యాదిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను, సిబ్బందిని సత్కరించారు. మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ పోటీల్లో విజేతలకు అందించే రూ.15వేల పారితోషికాన్ని మినుముల యాదవరెడ్డి స్వార కార్థం అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ గండ్ర శ్రీకాంత్, పూర్వ అధ్యక్షుడు ఉపేందర్‌గుప్తా, లక్ష్మణ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రఘునాథపల్లి, మార్చి 8: స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల వల్ల శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. మండలంలోని గబ్బెట, కంచనపల్లి, నిడిగొండ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని తెలిపారు.

### నేడు వెల్దండ, నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంతోపాటు వెల్దండ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ నర్సింహ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

డ్రైవింగ్ లైసెన్స్‌లు అందిస్తున్న నాయకులు

## డ్రైవింగ్ లైసెన్స్‌ల అందజేత

కొడకండ్ల, మార్చి 8 : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం మండలంలోని నర్సింగాపురంలో శుక్రవారం 20మంది యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లను బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేశగాని సతీశ్ అందజేశారు. వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనే ధ్యేయంతోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సొంత ఖర్చులతో వీటిని యువతకు ఉచితంగా అందిస్తున్నారని ఆయన వివరించారు.

ఎస్సైని సన్మానిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

## ఎస్సైని కలిసిన ఆటో యూనియన్ నాయకులు

రఘునాథపల్లి, మార్చి 8 : ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దూదిమెట్ల నరేశ్‌యాదవ్‌ను శుక్రవారం ఆటో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహన పత్రాలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు అడ్డూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పేరబోయిన పరశురాములు, తాళ్లపల్లి మహేందర్, సీహెచ్ యాదగిరి, అమృతం యాదగిరి, సికందర్, బండి భాస్కర్, వేణు, రబ్బాని పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఆటోడ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ఘటనా స్థలంలో గాయాలతో దయాకర్

చిల్పూరు, మార్చి 8 : హైదరాబాద్-వరంగల్ హైవేపై మండలంలోని నష్కల్ బస్టాప్ సమీపంలో శుక్రవారం కారు ఢీకొని ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న బ్రెడ్ సప్లై ఆటోను వెనుక నుంచి గుర్తు తెలియని కారు ఢీకొంది. ఈ ఘటనలో వనమాల కనపర్తికి చెందిన ఆటో డ్రైవర్ దయాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కానిస్టేబుల్ ఇంద్రాచారి 108 వాహనంలో బాధితుడిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు విషయమై సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి దర్యాప్తు చేస్తామని ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నర్మెట, మార్చి 8: మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన పుప్పాల బ్రహ్మచారి(50) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ద రాజిరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ కొంపెల్లి రాజు, బీఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి గుండేటి రాజశేఖర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ బైరగోని రాజు ఉన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరీదుల యాదయ్యగౌడ్ మృతుడి కుటుంబానికి రూ.5వేలు సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పులి రాజు, రాజ్‌కుమార్, లింగాల రమేశ్, నాగపురి రాజు, పరశురాములు, కుమారస్వామి, రాంచందర్, రాజేశ్, రాజు, కాంగ్రెస్ నాయకులు భూక్యా జయరాంనాయక్, బుర్ర రాజు, గొల్లపల్లి అంజయ్య, నగేశ్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, మార్చి 8: మహిళలు విద్య, వైద్య రంగాలతోపాటు రాజకీయంగా రాణించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షే మ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. జనాభాలో సగ భాగంగా ఉన్న మహిళలు సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలని యశస్వినీరెడ్డి సూచించారు. మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇద్దరు దివ్యాంగులకు స్కూటీలు, వృద్ధులకు చెక్కులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో జయంతి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎంపీడీవో ఆవుల రాములు, మల్లీశ్వరి, తహేరా బేగం, గిరగాని హేమలత, ఎన్నారై లక్ష్మీ పాల్గొన్నారు.

### బస్సులో తొర్రూరుకు వెళ్లిన ఎమ్మెల్యే..

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆర్టీసీ బస్సులో తొర్రూరుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన శ్రీ తాతిరెడ్డి శశిధర్ రెడ్డి, తండ్రి: క్రిష్ణారెడ్డి, నివాసం: 1-79/1, నాగిరెడ్డిపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లా గారి యొక్క ఒరిజినల్ రిజిస్ట్రేషన్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంటు నెం. 1817/2021 గలది బచ్చన్నపేట నుండి నాగిరెడ్డిపల్లెకు బైక్‌పై వెళ్ళుచుండగా ప్రయాణంలో పడిపోయినది. గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంటు నెం. 1817/2021 గల డాక్యుమెంటు ఎవరికైన దొరికినచో క్రింద తెలిపిన ఆఫీస్ నందు సహకారం తెలుపగలరు. ఇట్టి బహిరంగ ప్రకటన నా క్లయింటు కోరిక మేరకు ఇవ్వడమైనది.

పైర్యూలు: జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ఇల్లు నెం. 1-95, దీని మొత్తం వైశాలం 280.33 చ.గ.లు దీనికి సరియగు 234.35 చ.మీ.లు, ఆర్.సి.సి.తో నిర్మాణం వైశాల్యం 242.00 చ.అ.లు దీనికి 26.88 చ.గ.లు మిగిలిన వైశాల్యం 253.45 చ.గ.లు దీనికి సరియగు 211.88 చ.మీ.లు.

హద్దులు: తూర్పు: టి.భాస్కర్ రెడ్డి గారి ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: టి.శ్రీనివాస్ రెడ్డి గారి ఇల్లు, దక్షిణం: కర్రె కనకయ్య గారి ఇల్లు.

జనగామ,
తేది: 08-03-2024,
ఇట్లు: పర్వత యుగంధర్, B.A, LL.B., అడ్వకేట్, R/o. Jangaon Town, Jangaon Dist. Cell: 9963260654.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి నల్ల అరవింద్, తండ్రి: పోషయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రారు జనగాం వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ జనగాం, మండలపరిషత్ దేవరుప్పుల, గ్రామ పంచాయితి బోర్డు కడవెండి, కడవెండి గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెం. 4-44A6 గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణం: 161.11 చ.గ.లు, సరియగు 134.70 చ.మీ.లలో ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము: 100.00 చ.అ.లు, నిర్మించబడినట్టి ఇల్లు రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: 14 అడుగుల రోడ్డు, దక్షిణము: 40 అడుగుల రోడ్డు, తూర్పు: 40 అడుగుల రోడ్డు, పడమర: జెర్రిపోతుల భాస్కర్ గారి ఇల్లు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

నమస్తే తెల